


# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక



సంపుటి : 01 సంచిక : 495 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, సబ్ ఎడిటర్ : డాక్టర్. ప్రకాష్ జాదవ్, బుధవారం.22.10.2025 పేజీలు :6 వెల : రూ.4







# రిపోర్టర్-మల్లాది సూర్య ప్రకాష్ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అమరావతి వర్కింగ్-జర్నలిస్టుల అసోసియేషన్(ప్రెసిడెంట్) అధ్యక్షులు-మెహర్ బాబా!

## జై భీమ్ సేవా దళం(భారత్) అధ్యక్షురాలు-కే.భ్రమరాంబ

నివాస్ న్యూస్:అక్టోబర్,22 తిరువూరు : ప్రతినిధి మెహర్ బాబా తిరువూరు మండలం అంజనాపురం గ్రామానికి చెందిన మల్లాది సూర్య ప్రకాష్ గత కొంతకాలము నుండి ఆర్కే న్యూస్ ఛానల్లో రిపోర్టర్ గా పనిచేస్తూ ఉన్నాడు ఈ మధ్యకాలంలో ఆరోగ్యరీత్యా మెడిసిన్ వాడుతూ కుటుంబ పోషణ నిమిత్తం అదేవిధంగా ఛానల్ వార్తలు విషయంపై కూడా ప్రజల్లో తిరుగుతూ సోమవారం సాయంత్రం కూడా తోటి రిపోర్టర్లతో సరదాగా గడిపిన సందర్భాలు లేకపోలేదు. రాత్రి 7-గంటల సమయములో అకస్మాత్తుగా కళ్ళు తిరిగి పడిపోయిన నేపథ్యంలో తిరువూరులోని భవాని హాస్పటల్ నందు చికిత్స నిమిత్తము జాయిన్ చేయగా ఆ సమయంలో డాక్టర్స్ హార్ట్ స్ట్రోక్ తో చనిపోయినట్లుగా నిర్ధారించారు. అనంతరం బాడీని వారి స్వగృహం అయిన అంజనాపురానికి కుటుంబ సభ్యులు తీసుకువెళ్లిన నేపథ్యంలో మంగళవారం ఉదయం వారి స్వగ్రాహానికి వెళ్లి సూర్య ప్రకాష్ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపిన. అమరావతి-వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ప్రెసిడెంట్)అధ్యక్షులు:మెహర్ బాబా వాసం,ఉపాధ్యక్షులు షేక్ బాషా,వెంకట్,శివమణి, బి.ఆర్.కె-రిపోర్టర్ అహ్మద్, జై భీమ్ సేవా దళం(భారత్) వ్యవస్థాపక మహిళ అధ్యక్షురాలు కే భ్రమరాంబ.







నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# అక్కపాలెంలో అక్రమ ఇసుక తరలింపు అడ్డుకున్న గ్రామస్తులు

**శాసనసభ్యులు కొలికపూడి చెప్పినట్లుగా ఈ ఇసుక మాఫియా నాయకుల అండదండలతో నడుస్తుందా?**

**ఈ మాఫియా వెనుక రాజకీయ హస్తము లేకపోతే ఇంత ధైర్యం తో తోలుతారా?**


**17,వ తేదీ అర్ధరాత్రి కూడా అక్రమ మట్టి మాఫియా కు-అధికారులకు- నాయకులకు-సంబంధం ఉందా?**

**లేకుంటే ఈ అధికారులు ఎందుకు చోద్యం చూస్తారు మాఫియా ఎందుకు విచ్చలవిడి తూలకాలు తోలతారు!**

**ఈ మాఫియాలపై వీరికి సహకరిస్తున్న అధికారులపై ఈ మంచి కూటమి ప్రభుత్వం లో ఉన్న ఉన్నత అధికారులే తేల్చాలి!**

నివాస్ న్యూస్:అక్టోబర్,22 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా ఏ.కొండూరు మండలం నుండి తెలంగాణకు అక్రమ ఇసుక తరలిస్తున్న 5-ఇసుక ట్రాక్టర్లను తిరువూరు(మం)అక్కపాలెంలో శివారులో అడ్డుకున్న గ్రామస్తులుఇటీవల కాలంలోఉచిత ఇసుక పేరుతో యథేచ్ఛగా అక్రమంగా సాగుతున్న ఇసుక రవాణా. తిరువూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సైతం తెలంగాణకు తరలిస్తున్న అనేక టిప్పర్లను పట్టుకున్న సంఘటనలు కోకొల్లలు అయినప్పటికీ ఆగని అక్రమ ఇసుక మాఫియా దందా వ్యాపారం.





శాసనసభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావు చెప్పినట్లుగా ఈ మట్టి మాఫియా,ఇసుక మాఫియా పై,రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయా? 17.వ తేదీ అర్ధరాత్రి తిరువూరులో జరిగిన ఈ మట్టి మాఫియా కూడా సహకరించింది ఈనాయకులు, అధికారులే ఈ లోకంలో ఉన్న రెవెన్యూ పోలీస్ అధికారులపై మాకు నమ్మకం లేదు ఈ మంచి కూటమి ప్రభుత్వంలో ఉన్న పై ఉన్నత అధికారులే వీటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అంటున్న నియోజకవర్గ ప్రజానీకం.












# కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి రూ. కోటి నష్ట పరిహారంసీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21**

పోలీస్ వెల్ఫేర్ నుంచి రూ. 8 లక్షలు, పోలీస్ భద్రతా సంక్షేమం నుంచి రూ. 16 లక్షల ఎక్స్ గ్రేషియా అందిస్తాము.. ప్రమోద్ కుటుంబానికి 300 గజాల ఇంటి స్థలం రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుంది.. కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుంది..




# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


# పంట నమోదులో పాత పద్ధతినే కొనసాగించాలి.

సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామం.రైతుల కోసం చరవాణిలో పీఎం కిసాన్ కపాస్ యాప్ డౌన్ లోడ్ చేసుకొని పత్తి పంట వివరాలు నమోదు చేయాల్సి ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాత పద్ధతినే కొనసాగించాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు,ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకుని పంట వివరాలు పొందుపరచడం కష్టతరమవుతుందని తెలిపారు.


# తెలుగు రాష్ట్రాల జనసేనపార్టీ నూతన ప్రధాన కార్యదర్శిని కలిసిన మక్తల్ జనసేన పార్టీ ఇంచార్జి డాక్టర్ మణికంఠ గౌడ్



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ లో రెండు తెలుగు రాష్ట్రాల నూతన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన ప్రముఖ సినీ నిర్మాత రామ్ తాళ్లూరి.అన్న.ని మక్తల్ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో రామ్ తాళ్లూరి అన్న.ని మర్యాదపూర్వకంగా కలిసి అన్న.కష్టానికి ఈ పదవి వచ్చినందుకు పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పవన్ కళ్యాణ్ అన్న ఆశయాలను జనసేన పార్టీ సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లాలని ప్రజలకు సేవ చేయాలని జనసేన పార్టీని బలంగా తీసుకెళ్లాలని మరింత బలోపేతంగా తీసుకెళ్లాలని మా మక్తల్ నియోజవర్గం కూడా పార్టీ బలోపేతానికి మా వంతుగా కృషి చేస్తామని తెలపడం జరిగింది. మక్తల్ ప్రాంతం గురించి మరియు ఎంతో మహిమగల మన మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి.చరిత్ర గురించి కురువపురం దత్తపీఠం.గురించి వివరించడం జరిగింది. అలాగే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ సురేష్ రెడ్డి.ని కూడా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మక్తల్ జనసేన పార్టీ నాయకులు రామన్ గౌడ్, గౌడి బాల్రెడ్డి, శివ ప్రసాద్, హనుమంతు, భీమేష్, పరశురాం, భీమేష్, ఆంజనేయులు, శ్రీను, బాలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21

మంగళగిరిలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్న సీఎం చంద్రబాబు. ఉదయం 7.30 గంటలకు పోలీసు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం.

# సైక్లింగ్ క్రీడలలో క్రీడా నైపుణ్యతను క్రీడా ప్రతిభను చాటిన విద్యార్థులను మెరిట్ సర్టిఫికెట్ ఇచ్చి కృతజ్ఞతలు తెలిపిన. పి ఈ టి గోపాలం.





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి ,బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఈనెల 19న ఆదివారము ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలు 14,16,18, సంవత్సరాల లోపు బాల బాలికలకు. 5,10కి.మీ. 18 సంవత్సరాలు పైబడిన మహిళలకు, పురుషులకు 10,20 కి.మీ. పోటీలు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి కొత్త గార్లపల్లి రోడ్డు లో నిర్వహించి గెలుపొందిన వారికి మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్, పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్, సొంత ఖర్చులతో,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం అందజేసి, వారిని అభినందించారు. సైక్లింగ్ క్రీడలలో క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటిన 53 మంది బాలబాలికలను రాష్ట్రస్థాయి రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలకు ఎంపిక చేసినట్లు బి.గోపాలం తెలిపారు . రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలు నవంబర్ 3 నుండి 5 వరకు రంగారెడ్డి జిల్లాలో జరుగు పోటీలకు పంపుతామని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన 14 సంవత్సరాల లోపు బాల బాలికలు:-అనూష, మానస్వి, శిల్ప, నర్మదా, అక్షర, శరణ్య, మల్లేశ్వరి, జ్ఞాపిక ,బి. అనూష, అంబిక,, శ్రీనివాస్, నరేందర్, అభిరామ్, చరణ్ తేజ్ ,నితిన్, మల్లేష్, మనోజ్ కుమార్, గౌతమ్, 16 సంవత్సరాల లోపు బాలబాలికలు:- హిందూ, త్రివేణి, ఇందు, త్రివేణి ,వైశాలి ,కళ్యాణి, మౌనిక ,సిరి ప్రార్ధన, సి .జ్యోతి, సి .నందిని ,ప్రణీతి, గీతిక, జి. రమేష్, రోహిత్ ,వెంకటేష్, అజయ్, సుధాకర్, ఆనంద్, విశాల్, 18 సంవత్సరాల లోపు బాల బాలికలు:-కావేరి, వైశాలి, స్పందన, నాగేశ్వరి, వెంకటేష్, జస్వంత్, ప్రజ్వల్ ,పరశురాం, 18 సంవత్సరాలు పైబడిన మహిళలు పురుషులుబీ-గాయత్రి, అనూష, త్రివేణి, వెన్నెల, స్పందన, పురుషోత్తం, పరుశురాం, లక్ష్మణ్,53 మంది ఎంపికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. ఈ పోటీలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి 300 మంది బాలబాలికలు పాల్గొన్నారని . సైకిలింగ్ క్రీడాకారులకు మధ్యాహ్న భోజనం వసతి మక్తల్ నియోజకవర్గ జనసేన అధ్యక్షుడు డాక్టర్ మణికంఠ గౌడ్ కల్పించారని ఆయను బి.గోపాలం ఘనంగా సన్మానించి , ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు, పీఈటీలు విష్ణువర్ధన్, రేణుక, మీనా కుమారి, స్వరూప, మంజుల, త్రివేణి, వెన్నెల ,స్వప్న, అనిత, లక్ష్మి, అనూష, దేవకమ్మ, గాయత్రి, సరోజ, పాల్గొన్నారు.

# "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్.

ఈనెల 25 తో ముగియనున్న సర్వే

మహబూబాబాద్ అక్టోబర్ 21 : నివాస్ న్యూస్



తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అసువులుబాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి : జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ జిల్లా అక్టోబర్21(నివాస్ న్యూస్)









ప్రజల ధన, మాన ప్రాణ రక్షణలో అహర్నిశలు కృషి చేస్తూ.. విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయం లో స్మృతి పరేడ్ నిర్వహించి, అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 21 అక్టోబర్ 1959 వ సంవత్సరం లో సి.ఆర్.పి.యఫ్ - ఎస్.ఐ కరమ్ సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు లడక్ ప్రాంతంలో హాట్ స్ట్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన ఆర్మీ పై దొంగ దాడి చేసి 10 మందిని జవాన్ లను హతమార్చిందని, ఆ రోజు నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహిస్తున్నం అన్నారు. ఒక్కొక రాష్ట్రంలో ఒక్కొక్క రకమైన సమస్యలు ఉండేవి మన రాష్ట్రంలో గతంలో నక్సలిజం ప్రభావం ఎక్కువగా ఉండేదని, ఆ సమయంలో ఎంతో మంది జవాన్లను కోల్పోవడం జరిగిందని, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛతీస్ ఘడ్ మరియు అస్సాం వంటి కొన్ని నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలలోనూ అనేక మంది జవాన్లను కోల్పోవడం జరిగిందన్నారు. జమ్ముకాశ్మీర్ లాంటి రాష్ట్రాలలో పాక్ ప్రేరిపిత ఉగ్రవాదులతో ఎంతో మంది పోలీసులు, ఆర్మీ జవాన్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉగ్ర మూకలను హతమార్చి, తమ తనువులను చాలించారని, ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే మనం ఈ రోజు స్వేచ్ఛగా ఉండగలుగుతున్నాం అన్నారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధినిర్వహణలో 191-మంది జవాన్లు వీరమరణం పొందారని, ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు 5- మంది ఉన్నారు. వీరమరణం పొందిన వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు.పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని, ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే నేడు మనందరం సుఖ:సంతోషాలతో ఉండగలుగుతున్నాం అన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి, పోరాడటం జరుగుతుందని, అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయం అన్నారు. గత జూన్ నెలలో జరిగిన సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా శిధిలాల క్రింద చిక్కుకు పోయిన మృతదేహాలను వెలికి తీసి, తమ ధైర్య సహసాలను చాటుకున్నారు అన్నారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అన్నారు. పోలీస్ అమరుల కుటుంబాలను ఉధ్యేశించి మాట్లాడుతూ.. వారి కుటుంబాల సంక్షేమం, వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను చేకూరేలా, వారి కుటుంబాలలో మనోధైర్యాన్ని అందించటమే పోలీసు అమరవీరులకు అందించే నిజమైన నివాళి అన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకై ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, సైబర్ నేరాలు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తూ.. పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. అమరవీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు, కృష్ణకిషోర్, గంద్రతి మోహన్, ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయప్రతాప్, సీఐలు, ఆర్.ఐలు ఎస్.ఐ అధికారులు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

# విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం:

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.విధినిర్వహణలో పోలీసులు త్యాగం స్ఫూర్తిదాయకం. శాంతియుత సమాజం, పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యం: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి. విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే. ను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. పోలీసు పరేడ్ గ్రౌండ్లో నీ అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య పోలీస్ అధికారులు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం 24.7 పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఏక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే రియాక్ట్ అయి కంట్రోల్ చేయడం జరుగుతుందని చెప్పారు.శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉందని తెలిపారు. అమరులైన పోలీసులకు, వారి కుటుంబాలకు ఎలాంటి అవసరాలు ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పూరి సహకారం ఉంటుందని కలెక్టర్వారి కుటుంబాలకు ఎలాంటి అవసరాలు ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అమరులైన పోలీసులకు ప్రత్యేకంగా ఈరోజు నివాళులర్పించడం జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈరోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి ప్రజల కోసం సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు.

# జూబ్లిహిల్స్‌లో 150కిపైగా నామినేషన్లు !

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21 జూబ్లీహిల్స్ఉపఎన్నికల అభ్యర్థుల పరంగా రికార్డు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. నామినేషన్ల గడువు మంగళవారం ముగిసింది. మొత్తంగా 150కిపైగా నామినేషన్లు దాఖలయ్యాయి.బి బీఆర్ఎస్ పార్టీ వ్యూహంలో భాగంగా ఫార్మా సిటీ బాధితులు, రీజనల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోయే రైతులు పెద్ద ఎత్తున నామినేషన్లు వేశారు. తమ సమస్యలు చర్చనీయాంశం అవుతాయన్న ఉద్దేశంతోనే తాము నామినేషన్లు వేశామని చెబుతున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన వారు కాకుండా..ఇతరులంతా నిరసనల కోసమే నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో ఓ పది, ఇరవై మంది ఉపసంహరించుకున్నా మిగతా వారందరూ పోటీలో ఉండే అవకాశం ఉంది. నాలుగైదు ఈవీఎం మిషన్లను ఉపయోగించాల్సి రావొచ్చు. ఎంత మంది పోటీలో ఉన్నా ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య పోటీ సాగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే మూడు పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. నామినేషన్ల ఉపసంహారణకు గడువు 24వ తేదీ వరకూ ఉంది. నామినేషన్ల పరిశీలన బుధవారం జరుగుతుంది. ఆ రోజున తిరస్కరణకు గురయ్యే నామనేషన్లలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత నామినేషన్ ఉంటే మాత్రం.. బీఆర్ఎస్అభ్యర్థిగా విష్ణువర్ధన్ రెడ్డి ఉంటారు.కానీ అలాంటి అవకాశాలు దాదాపుగా ఉండవని భావిస్తున్నారు. అందుకే ప్రధానంగా మూడు పార్టీల అభ్యర్థుల మధ్యనే పోరు ఉంటుంది.

# కానిస్టేబుల్ దాడిలో యువకునికి ప్రాణాపాయం

సామర్లకోట : పట్టణంలో దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా కాల్చుతున్న యువకులను చెదరగొట్టే క్రమంలో ఒక కానిస్టేబుల్ చేతిలో గాయపడిన యువకుడు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. ఆ యువకుడిని కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం%ొ%సోమవారం రాత్రి బ్రౌన్ పేట సెంటర్లో యువకులు పోటాపోటీగా తారాజువ్వలు వేసుకుంటుండగా రాత్రి 8.30 గంటల ప్రాంతంలో కానిస్టేబుల్ వచ్చి యువకులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో బ్రౌన్ పేట జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రాంతానికి చెందిన యువకుడు దడాల అక్షయకుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అతనికి శ్వాస పరంగా ఇబ్బంది పడటంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ విషయం తెలుసుకున్న దళిత సంఘాల నాయకులు, ప్రజలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని నిరసన తెలిపారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు లింగం శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో భాగంగా డిఎస్‌పి డి.శ్రీహరిరాజును, స్థానిక సిఐ ఎ.కృష్ణభగవాన్‌లను ప్రజలు ముట్టడించారు. దళితులపై పోలీస్ దాడులు అరికట్టాలంటూ నినాదాలిచ్చారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకునికి ఏమైనా జరిగితే సాహించేది లేదని హెచ్చరించారు. దీనికి కారకుడైనా పోలీస్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## వనవాసి సేవాలాల్ మహారాజ్ నిలయంలో ఘనంగా దీపావళి వేడుకలు

### గిరిజన విద్యార్థులతో కలిసి దీపావళి సంబురాలు



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వనవాసి సేవాలాల్ మహారాజ్ నిలయంలో దీపావళి వేడుకలు హర్షాతిరేకాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్‌చంద్, కార్యదర్శి మరియు సింగరేణి డిప్యూటీ జనరల్ మేనేజర్ కలవల చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది దీపావళి పండుగను ఆదివాసి గిరిజన విద్యార్థులతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంతోషాలు పంచుకోవడం లక్ష్యమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్య అభ్యసించి, భవిష్యత్తులో ఉన్నతాధికారులుగా ఎదిగి సమాన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు గుములపురం సత్యనారాయణ, చిట్టిమల్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## శ్రీనగర్‌లో ఉచిత కంటి పరీక్ష శిబిరం



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవిపల్లి**

లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం, వికాస్ తరంగణి ఆధ్వర్యంలో నేడు 22వ తేదీ జరిగే ఉచిత కంటి పరీక్ష శిబిరం ప్రదేశాన్ని పరిశీలించిన సీనియర్ లయన్స్ క్లబ్, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణ చందర్ రావు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్‌చంద్.

శ్రీనగర్ కాలనీ ఐదవ వీధిలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గ్రౌండ్‌లో అక్టోబర్ 22నా తేదీ ఉదయం 9 గంటల నుంచి శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ శిబిరాన్ని శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి, ఖమ్మం నిర్వహించనుంది. గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్, సింగరేణి, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్‌దారులు, ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీల కింద ఉన్నవారి కోసం క్యాష్‌లెస్ క్యాటరాక్ట్ ఆపరేషన్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. శిబిరానికి హాజరయ్యే ప్రతి కుటుంబానికీ రూ. 2,000 విలువైన ఉచిత ఫ్యామిలీ ప్రివిలేజ్ కూపన్ అందజేయబడనున్నట్లు రమేష్‌చంద్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 98856 30479, 72878 45001 నంబర్లను సంప్రదించాలని సూచించారు. (అందరూ ఆహ్వానితులే). ఈ కార్యక్రమంలో చిట్టిబాబు శ్రీశైలం జయకుమార్, ప్రకృతి ప్రేమికుడు బాలునాయక్, కలవల చంద్రశేఖర్ మండల ప్రభుత్వ వైద్యాధికారి సిబ్బంది, వికాస తరంగిణి చీఫ్ కోఆర్డినేటర్, రమాదేవి సభ్యులు వెంకటేశ్వర సాబు, పాల్గొన్నారు

## నవంబర్ 7న ఏపీ కేబినెట్ భేటీ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21**

నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సుపై చర్చ. సదస్సు నిర్వహణకు మంత్రులకు బాధ్యతలు. సదస్సు ఏర్పాటుపై ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం నియామకం.

## ఏపీలో కొత్తగా 7 డయాలసిస్ కేంద్రాలు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21**

గతేడాది కిడ్నీ రోగుల ఉచిత డయాలసిస్‌కు పెట్టిన ఖర్చు రూ. 164 కోట్లు : మంత్రి సత్యకుమార్ యాదవ్

## ధ్వంసమైన రహదారులపై బీఆర్ఎస్ పార్టీ డిజిటల్ నిరసన: మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్

### ప్రజా సమస్యల పై అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాలి



**నివాస్ న్యూస్ సుజాతనగర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోని ధ్వంసమైన రహదారులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టింది. జిల్లా అధ్యక్షుడు రెగా కాంతారావు పిలుపు మేరకు,కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యుడు వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సుజాతనగర్,సీతంపేట బంజార గ్రామాల మధ్య ఉన్న ఎదుళ్ల వాగు మలుపు వద్ద గత 20 రోజులుగా రహదారి మధ్య భారీ గుంత ఏర్పడి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ధ్వంసమైన రహదారిపై కూర్చొని నిరసన తెలిపారు. రహదారి దుస్థితిని సెల్ఫీలు, వీడియోలు రూపంలో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ ప్రజా సమస్యను బలంగా ఎదురు పెట్టారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ మాట్లాడుతూ...గుంతలతో నిండిపోయి ప్రమాదకరంగా మారిన ఈ రహదారి వెంటనే మరమ్మతులు చేయాలి. ప్రభుత్వం,సంబంధిత శాఖలు మేల్కొనాలి. లేకపోతే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం (పి ఆర్) కార్యాలయాన్ని బీఆర్ఎస్ పార్టీ ముట్టడిస్తుంది" అని హెచ్చరించారు. కార్యక్రమంలో గూగులోతు చందర్ నాయక్, భూక్యా శోభన్, లావుడ్యా ప్రసాద్, గూగులోతు చిట్టిబాబు తదితరులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజనాభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన ఐటిడిఎ ఈఈ మధుకర్

### స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్,గిరిజన భవన్,గిరిజన బాలుర హాస్టల్ నిర్మాణ పనులు పరిశీలన



**నివాస్ న్యూస్ ఖమ్మం**

ఖమ్మం జిల్లా పరిధిలో కొనసాగుతున్న పలు గిరిజనాభివృద్ధి కార్యక్రమాలను ఐటిడిఎ భద్రాచలం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ. మధుకర్ సందర్శించారు. కూసుమంచి ప్రాంతంలో నిర్మాణం జరుగుతున్న స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్,గిరిజన భవన్, గిరిజన బాలుర హాస్టల్ పనులను పరిశీలించి నిర్మాణాల పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఈఈ మధుకర్ మాట్లాడుతూ... పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించి,నిర్ణీత గడువులో పూర్తి చేయాలన్నారు. గిరిజన విద్య,వసతి సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ పనులు త్వరగా పూర్తయ్యేలా నిర్మాణ సంస్థలు పూర్తిస్థాయి శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా గిరిజన శాఖ డీడీని మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీఈరాజు,ఏఈ హిమజ, మహేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వాళ్లకు అదే చివరి రోజు కావాలి చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21**

ఆడబిడ్డలపై అఘాయిత్యం చేస్తే ఎంతటివాడైనా సరే అదే వాడికి చివరి రోజు కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. లా అండ్ అర్డర్ కంటే ఏదీ ముఖ్యం కాదని, కూటమి సర్కారు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి, ప్రజలకు అండగా ఉండే పోలీసులకు తాను మద్దతుగా ఉంటానన్నారు. మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ గ్రౌండ్స్ లో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొన్న చంద్రబాబు.. ఈ వ్యాఖ్యలు చేశారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో బాలింత మృతి?

పిఠాపురం : వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింత మృతి చెందిందంటూ కుటుబం సభ్యులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు గొల్లప్రోలు మండలం చేబ్రోలుకు చెందిన దొండపాటి శ్రీదుర్గ(25) గర్భం దాల్చిన నాటి నుంచి పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతోంది. హైరిస్క్ పేషెంట్‌గా ఆమె వైద్యం తీసుకుంటుంది. ఈ నెల 13న వైద్య పరీక్షలకు వెళ్లింది. వైద్యులు సూచన మేరకు డెలివరీ కోసం ఆసుపత్రిలో చేరింది. 14న వైద్యులు శ్రీదుర్గకు నార్మల్ డెలివరీ అయ్యింది.

## ప్రమాదకర పనులు కాంట్రాక్ట్ కార్మికులతో చూపించవద్దు: భూక్య రమేష్ డిమాండ్

### ప్రాణాలను అరచేతులలో పెట్టుకుని పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు



నివాస్ న్యూస్ కొత్తగూడెం (రిపోర్టర్ హేమశ్రీ మాలోత్)

సింగరేణి సెంట్రల్ వర్క్‌షాప్‌లో కాంట్రాక్ట్ కార్మికులతో ప్రమాదకరమైన జంగిల్ కటింగ్ పనులు చేయించవద్దని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సివిల్ జిఎం కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఈకి వినతిపత్రం అందజేశారు. భూక్య రమేష్ మాట్లాడుతూ, వర్క్ ఆర్డర్‌లో లేని పనులను కాంట్రాక్ట్ కార్మికులతో బలవంతంగా చేయించడం సరికాదన్నారు. జంగిల్ కటింగ్ వంటి పనులు ప్రాణాలకు ముప్పు అని, యంత్రాలతో చేయాల్సిన పనులను కార్మికులపై మోపడం బాధాకరమని విమర్శించారు. "కొంచెం పరధ్యానం జరిగినా మహిళా కార్మికురాలు కట్లపాము కాటుకు గురై ప్రాణాలు పోయే స్థితి వచ్చింది. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం" అని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రమాదకర పనులు ఆపిస్తాం : ఏఈ హామీ

ధర్నాలో ఏఈ స్పందిస్తూ, కాంట్రాక్ట్ కార్మికులతో ప్రమాదకర పనులు చేయించబోమని హామీ ఇచ్చారు. జంగిల్ పనులను తక్షణమే నిలిపివేసి, టెండర్ ద్వారా యంత్రాలతో చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యను సివిల్ ఎస్.ఇకి నివేదించి తగు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సూరం ఐలయ్య, గుగులోత్ సక్రం తదితరులతో పాటు అనేక మంది కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

### రాష్ట్ర హోం - విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత వంగలపూడి



**అమరావతి, నివాస్ న్యూస్ అక్టోబరు 21**

నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం దార్కానిపాడు గ్రామంలో హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించినట్లు రాష్ట్ర హోం / విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత వంగలపూడి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర పురపాలక / పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ సమగ్ర దర్యాప్తుకు ఆదేశించడం జరిగిందన్నారు. ఇదే విషయంపై నేడు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమగ్రంగా చర్చించి బాదిత కుటుంబానికి పరిహారాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ ఘటనలో మరణించిన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, రూ. 5 లక్షల నగదు పరిహారాన్ని ప్రకటించారన్నారు. వారి ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ. 5 లక్షల చొప్పున ఫిక్సుడ్ డిపాజిట్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఆ ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ పవన్, భార్గవ్ లకు కూడా ప్రభుత్వం పరిహారం ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు. మృతుని సొంత తమ్ముడైన పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ. 5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని ఆమె తెలిపారు. అదే విధంగా భార్గవ్‌కు రూ. 3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, విచారణ వేగవంతంగా జరిగేందుకై ప్రత్యేక పీపీని నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ హత్యకు కారణమైన నిందితునికి ఎట్టి పరిస్థితిల్లోనూ బెయిల్ రాకుండా చూడాలని, కఠినంగా శిక్షించేందుకు సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాదికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు.

ఈ సంఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణిస్తూ వెంటనే రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, అందుతో తాను, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. పి. నారాయణ, తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మరియు కందుకూరి శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సభ్యులగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ కమిటీ సభ్యులు హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి, ప్రభుత్వ పక్షాన పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఘటనకు కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరుగుతుందని భరోసా ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.

పోలీసుల కథనం ప్రకారం, నిందితుడు కాకర్ల హరిశ్చంద్ర ప్రసాద్ తన వాహనంతో తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు, పవన్, భార్గవ్ లు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను రాళ్లపాడు సమీపంలో ఢీకొట్టడం జరిగిందన్నారు. ఈ ఘటనలో లక్ష్మీ నాయుడు అక్కడికక్కడే మృతి చెందగా, పవన్, భార్గవ్ లు తీవ్రమైన గాయాలు పాలవ్వడం జరిగిందన్నారు. బాదితుని సొంత తమ్ముడైన పవన్ వెన్నుపూస పూర్తిగా దెబ్బతిందని, నడవలేని స్థితిలో ఉన్నాడని ఆమె తెలిపారు. హరిశ్చంద్ర ప్రసాద్, లక్ష్మీ నాయుడు మధ్య ఆర్థిక లావాదేవీల్లో వచ్చిన తేడాల నేపథ్యంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు.

## కామన్ మ్యాన్ చంద్రబాబు !

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21**

సీఎం అంటే అందరూ చీఫ్ మినిస్టర్ అనుకుంటారు. కానీ చీఫ్ మినిస్టర్ మాత్రం సీఎం అంటే కామన్ మ్యాన్ అనుకోవాలి. చాలా మంది ముఖ్యమంత్రులు అలా అనుకోలేరు. పనుల బిజీ అనుకుంటారు. మరికొంత మంది తాము దైవాంశ సంభూతులం అనుకుంటారు. అలాంటి వారిని ప్రజలు ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచుతారు. సీఎం అంటే కామన్ మ్యాన్ అనుకునేవారిని మాత్రం .. ప్రజలు ఆ కామన్ మ్యాన్ దగ్గరే అధికారం ఉంచుతారు. చంద్రబాబు ఇప్పుడు కామన్ మ్యాన్ పాలన చేస్తున్నారు.

ప్రజలతో కలిసిపోయే విధానం హైలెట్

దీపావళి సందర్భంగా చంద్రబాబునాయుడు .. విజయవాడలో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో పాల్గొనడానికి వెళ్లారు. ఆ సమయంలో ఆయన బీసెంట్ రోడ్ కువెళ్లారు. అక్కడ దీపావళి మార్కెట్ జరుగుతోంది. వేడుకలు జరుగుతున్నాయి. అక్కడ చంద్రబాబు ఉల్లాసంగా గడిపారు. వ్యాపారులతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. అడిగిన వారితో ఫోటోలు దిగారు. సెక్యూరిటీ పేరుతో ఎవర్నీ ఇబ్బంది పెట్టలేదు. దాదాపుగా గంటకుపైగా చంద్రబాబు ఆ మార్కెట్ లో గడిపారు. చాలా మంది చిరు వ్యాపారులతో మాట్లాడారు.

ఆయా వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడం కీలకం

ఓ ముఖ్యమంత్రి ఇలా రావడాన్ని వారెవరూ ఊహించలేకపోయారు. చాలా మంది ఇది పబ్లిసిటీ స్టంట్ అనుకుంటారు కానీ.. సీఎం చంద్రబాబు లాంటి వాళ్లు అయితే పబ్లిక్ స్టంట్ అనుకుంటారు. పబ్లిక్ తో కలవడం ఆయనకు ఇష్టం. భద్రత కారణాలు.. ఇతర వాటి వల్ల కొన్ని ఆంక్షలు



ఉండవచ్చు కానీ.. వాటిని కూడా పక్కన పెట్టి నేరుగా కలిసి సమస్యలు వింటున్నారు. ఇటీవలి కాలంలో పెన్షన్లను పంపిణీ చేసే రోజున .. ఇంకా సమాజంలో వెనుకబడిపోయిన వర్గానికి చెందిన వారి ఇంటికి వెళ్లి వారి ఎదుగుదలకు అడ్డం పడుతున్న అంశాలను అడిగి తెలుసుకుంటున్నారు. అది ఆ ఒక్క కుటుంబానికి పరిమితమయ్యే సమాచారం కాదు. వారిని పైకి తీసుకు రావడానికి అవసరమయ్యే పాలసీల కోసం ఉపయోగపడే సమాచారం.

కామన్ మ్యాన్ సీఎం అని ప్రజల్లో భావన

గతంలో చంద్రబాబు జన్మభూమి, ప్రజల వద్దకు పాలన అంటూ ఎక్కువగా ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు టెక్నాలజీ పెరిగిపోయింది. ప్రజల్ని కలిసే స్టైల్ మారిపోయింది. అయితే అది డిజిటల్ గా ఉండకూడదని చంద్రబాబు అనుకుంటున్నారు.

# వామపక్ష తీవ్రవాద భావజాల ఉద్యమాల్లో ఉన్న అజ్ఞాత నాయకులు జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే తప్ప, చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదని స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో ప్రజల భద్రత, శాంతిని పరిరక్షిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆకాంక్షించారు.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం" సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖ గోషామహల్‌లో నిర్వహించిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరులను స్మరిస్తూ వారికి శ్రద్ధాంజలి ఘటించారు.

విధి నిర్వహణలో అమరులైన పోలీసు కుటుంబాల సభ్యులను పరామర్శించారు. శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శంగా నిలిచారని అభినందించారు.

ముఖ్యమంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ, విధి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు, పోలీసు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఇటీవలి కాలంలో కొందరు కీలక మావోయిస్టు నాయకులు లొంగిపోయిన అంశాన్ని ప్రస్తావిస్తూ మిగిలిన మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు.

పోలీస్ అంటే సమాజానికి ఒక నమ్మకం, భరోసా. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టాల్సి వచ్చినా వెనుకడుగు వేయరు. నెత్తురు చిందుతున్నా మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం.

పోలీసు ఉద్యోగం కత్తి మీద సాము వంటిదే. పోలీసులకు ప్రతి క్షణం పరీక్షే, ప్రతి దినం పోరాటమే. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, వీఐపీల రక్షణ.. ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారు.

మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు. సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మా ప్రభుత్వం పోలీసుల సంక్షేమం కోసం అనేక చర్యలను చేపట్టింది. అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్‌ఐలను రిక్రూట్ చేశాం.

సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం.

విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ళల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం. మెడికల్ సీట్లలోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం.

తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్‌గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు 2 కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.

ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 191 మంది పోలీసు సిబ్బంది, తెలంగాణలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించారు. 3 రోజుల కింద నిజామాబాద్ లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారు.

భర్త ప్రమోద్‌ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. 1 కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ వేతనంతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నాం.

వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి 16 లక్షల ఎక్స్ గ్రేషియా, పోలీస్ సంక్షేమం నుండి 8 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటాం.

ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం, దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించింది. అలాగే, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందింది. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనం.

తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే.

ఆ బాధ్యతతోనే పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాం. అందులో భాగంగా పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించాం.

పోలీస్ శాఖ ఇదే పనితీరును కొనసాగిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నాను. పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలు పాటించడం పోలీసింగ్ కు మూల స్థంభాలు. ఇవే సమాజాన్ని పోలీసులకు దగ్గరికి చేయడంతోపాటు పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందిస్తాయి. సమాజానికి దగ్గరగా ఉండే పోలీసింగ్ మోడల్‌ను అనుసరించాలి. అని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి , ఆయా విభాగాలకు చెందిన ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పోలీసు సురక్ష రూపొందించిన "అమరులువారు" పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# శ్రీశైలం ఘాట్ రోడ్డులో ప్రమాదం నలుగురికి తీవ్ర గాయాలు



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21**

శ్రీశైలం ఘాట్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శిఖరేశ్వరం తొలి మలుపు వద్ద ఆర్టీసీ బస్సు, కారు ఢీకొన్న ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే క్షతగాత్రులను బయటకు తీసి ప్రథమ చికిత్స తర్వాత కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# కానిస్టేబుల్ ప్రమోద్ ఇంటికి డీజీపీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21**

ప్రమోద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన డీజీపీ రియాజ్ దాడిలో మృతిచెందిన కానిస్టేబుల్ ప్రమోద్.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

కాకినాడ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అమరవీరుల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి కలెక్టర్, ఎస్‌పి బిందుమాధవ్, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. తొలుత ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారత్-చైనా సరిహద్దుల్లోని అక్సారు చిన్ వద్ద 1959 అక్టోబర్ 21న పంజాబ్ డిఎస్‌పి కరమ్‌సింగ్ నేతృత్వంలోని సిఆర్‌పిఎఫ్ బృందం గస్తీ కాస్తుండగా సియాచిన్ ఆక్రమణకు చైనా దాడులకు దిగిందన్నారు. వీరిని ఎదుర్కొంటూ చేసిన పోరాటంలో 10 మంది సిఆర్‌పిఎఫ్ పోలీసులు అమరులయ్యారన్నారు. వారి సేవలను స్మరిస్తూ అప్పటి నుంచి ఏటా అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమరులైన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. ప్రతి కుటుంబంలో ఏ సమస్య వచ్చినా పోలీసులు గుర్తుకు వస్తారని, వారిని గౌరవించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అందించాలని సూచించారు.

# ములుగు ఎస్పీ ఎదుట లొంగిపోయిన నలుగురు మావోయిస్టులు



**ములుగు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 21**

తెలంగాణ ములుగు జిల్లాలో మావోయిస్టుల లొంగుబాటు కొనసాగుతోంది. మంగళవారం, నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన నలుగురు సభ్యులు.. మాడవి కోసి, మాడవి ఇడుమే, మచ్చకి దేవా, మడకం బండి, ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు ఎస్పీ శబరీష్ తక్షణ సహాయంగారూ. 25,000అందించారు. అజ్ఞాత జీవితాన్ని విడిచిపెట్టి, పోలీసులను సంప్రదించే మావోయిస్టులకు ఎటువంటి హాని ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు.

# సిడ్నీ పర్యటన పూర్తి చేసుకుని వస్తున్న మంత్రి నారా లోకేష్

## ఘనస్వాగతం పలికిన ప్రవాస ఆంధ్రులు



**ఆంధ్రప్రదేశ్ న్యూస్ అక్టోబర్ 21**

సిడ్నీ పర్యటన పూర్తి చేసుకొని గోల్డ్ కోస్ట్ చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు.

# కానిస్టేబుల్ దాడిలో యువకునికి ప్రాణాపాయం

సామర్లకోట : పట్టణంలో దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా కాల్చుతున్న యువకులను చెదరగొట్టే క్రమంలో ఒక కానిస్టేబుల్ చేతిలో గాయపడిన యువకుడు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. ఆ యువకుడిని కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి బ్రౌన్ పేట సెంటర్లో యువకులు పోటాపోటీగా తారాజువ్వలు వేసుకుంటుండగా రాత్రి 8.30 గంటల ప్రాంతంలో కానిస్టేబుల్ వచ్చి యువకులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో బ్రౌన్ పేట జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రాంతానికి చెందిన యువకుడు దడాల అక్షయకుమార్ తీవ్రంగా గాయపడ్డాడు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాలలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21**

మాల ఉద్యోగుల సంఘం భారతదేశంలో ఏ రాష్ట్రంలో చేయని ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసి మాలలకు తీరని అన్యాయం చేసిందనీ అందుకు నిరసనగా మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మాల ఉద్యోగుల సంఘం సపోర్టుతో రాష్ట్రవ్యాప్తంగా వందకు పైగా నామినేషన్ వేయడం జరిగింది అందులో సంగారెడ్డి జిల్లా నుండి ఐదు నామినేషన్లు వేయడం జరిగింది.

1. సుజాత మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు జిల్లా
2. ఉదయ్ మాల విద్యార్థి సంఘం అధ్యక్షులు జిల్లా
3. అశోకు
కుమార్ రాజకీయనాయకులు
4. రవీందర్ వ్యాపారస్తులు
5. ప్రమోద్ కుమార్ ప్రైవేట్ ఉద్యోగులు

అనంతరం జూబ్లీహిల్స్ మీడియా పాయింట్ లో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పోటీ చేస్తున్నా నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో ఎరాష్ట్ర%శీ% లో చెయ్యని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేసి మాలలకు తీవ్ర అన్యాయం చేశారని అందుకు నిరసనగానే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నామినేషన్ వేషమనీ మాలల సత్తా ఏమిటో పాలకులకు రుచి చూపిస్తామని పేర్కొన్నారు.

. జిల్లా అధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే పార్లమెంట్లో చట్టం చేసి, రాజ్యాంగ సవరణ ద్వారా చేయాలి కానీ రాష్ట్ర ప్రభుత్వా. అత్యుత్సవాన్ని ప్రదర్శించి లేని అధికారాన్ని ఉపయోగించి అడ్డదిడ్డంగా, అశాస్త్రీయంగా కులగణన జేసి ఎస్సీలకేమో 2011 జనాభా లెక్కల ఆధారంగా ఉన్న 15% రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేస్తూ విభాగం ఒకటి 1 % విభాగం రెండు (మాదిగలక)కు 9% విభాగం మూడు (మాలల)కు5% వర్గీకరణ చేసి పెరిగిన జనాభా కనుగొనగా రిజర్వేషన్ పెంచలేదు, కానీ బీసీలకు ఏమో ప్రస్తుత జనాభా కనుగుణంగా రిజర్వేషన్ శాతాన్ని 42 శాతానికి పెంచి అమలు చేయడానికి జీవో తీసుకురావడం ప్రభుత్వం యొక్క ద్వంద నీతికి, మాలల పట్ల ప్రభుత్వం యొక్క ధమన నీతికి నిదర్శనం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు విజయరావు సలహాదారుడు సలహాదారులు అనంతయ్య ,మల్లేశం ప్రధాన కార్యదర్శి బి. రాజ్ కుమార్ తో పాటు దేవయ్య మరియు మాల మహానాడు నాయకులు విద్యసాగర్ రత్నం అనంత రాములు దుర్గ ప్రసాద్ ప్రమోద్ కుమార్ ఓయూ జేఏసీ నాయకులు భాను పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పరికరాలను సరఫరా చేసిన ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి

## ములుగు జిల్లా వ్యాప్తంగా 169 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం




**ములుగు నివాస్ న్యూస్ అక్టోబర్ 21**

తేమను కొలిచే మరియు బరువును కొలిచే పరికరాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అందించడం జరిగింది రైతులు అందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలి రైతుల శ్రేయస్సే ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని, కావున రైతులను ఇబ్బందులు పెట్టకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు యాసంగి పంట యొక్క సన్నిధానానికి 500 రూపాయల బోనస్ వేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది మంగళవారం అనగా ఈరోజున ములుగు జిల్లా కేంద్రంలో మార్కెట్ యార్డు కార్యాలయంలో మార్కెట్ కమిటి కార్యదర్శి సోనియా ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో నూతనంగా ప్రారంభించిన 169 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి తేమను కొలిచే, బరువును కొలిచే కాంటా పరికరాలను అందించారు. ఈ సందర్భంగా రేగ కళ్యాణి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కావలసిన పరికరాలను కూడా అందించామని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలని, దళారులకు ధాన్యం కొనుగోలు చేసి ఇబ్బందులకు గురి కావొద్దని సూచించారు. రైతన్న పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా ప్రభుత్వం మరియు మంత్రి సీతక్క గారు ముందస్తు ఏర్పాట్లు చేశారని, రైతన్నకు అన్యాయం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలను ప్రతి రోజు తనికి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతన్న శ్రేయస్సే లక్ష్యంగా సాగుతుందని, ఇప్పటికే ఏకకాలంలో రెండు లక్షల పంట రుణమాఫి, గత ఖరీఫ్ సీజన్లో సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్, రబీ సీజన్ యందు రైతు భరోసా 6000/- రూపాయలు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా 6000/- రూపాయలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు నడిపేవారు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వెంటనే ఆన్లైన్ చేసి డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ అయ్యేలా పని చేయాలని కోరారు. రైతన్న లేకుంటే మనం ఎవ్వరం లేము అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి పాలకవర్గ సభ్యులు, అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21**

కూటమి సర్కారు మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రతి 55 కి. మీలకు ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సమాజంలో అలజడులు ఉంటే పెట్టుబడులు రావన్న సీఎం చంద్రబాబు.. ఎవరు, ఎక్కడ, ఏ తప్పు చేసినా ఆధారాలతో పట్టుకునే పరిస్థితిని తీసుకువస్తామన్నారు. ఈగల్, శక్తి బృందాలు రాష్ట్ర పోలీసు వ్యవస్థను మరింత పటిష్టంగా నిలిపాయన్నారు.

# ఎయిమ్స్ బీబీనగర్ అవినీతి బహిర్గతం

## ప్రజా ధనాన్ని దోచిన వారిని తక్షణం సస్పెండ్ చేయాలి!

## ప్రజాధర్మ పార్టీరాష్ట్ర అధ్యక్షుడుచుంచు కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 21 (నివాస్ న్యూస్)

దేశ ప్రజల పన్నుల రూపంలో వచ్చిన ప్రజా ధనం, కొంతమంది అధికారుల ఇష్టానుసార అవకతవకలకు బలి అవుతుందనే వార్తలు సామాజిక ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి.ఎయిమ్స్ బీబీనగర్ లో కోట్ల రూపాయల విలువైన ఖర్చులు అనుమానాస్పదంగా జరిగాయని వెలుగులోకి రావడంతో కలకలం రేగింది.ఈ ఘటనపై ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ తీవ్రంగా స్పందిస్తూ ు "ప్రజా ధనాన్ని దోచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ధర్మం" అన్నారు.

అవినీతి వలలో ఎయిమ్స్ బీబీనగర్

మాజీ మెడికల్ సూపరింటెండెంట్ అభిషేక్ అరోరా ఆధ్వర్యంలో అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

పలు కాంట్రాక్టులు, పెట్రోల్ బిల్లులు, సరఫరా ఖర్చులు ు అన్నీ ఒకే ముసుగులో "కోట్లు కొల్లగొట్టిన" కుట్రగా బయటపడుతున్నాయి.

ఇది ప్రజల నిధిపై దాడి మాత్రమే కాదు, ప్రజా విశ్వాసంపై కూడా దెబ్బ అని చుంచు కుమార్ వ్యాఖ్యానించారు.

చుంచు కుమార్ కీలక డిమాండ్లు

1తక్షణ దర్యాప్తు:

ఎయిమ్స్ బీబీనగర్ అవినీతి వ్యవహారంపై సీబీఐ, ఏసీబీ, ఈడీ సంయుక్త విచారణ ప్రారంభించాలి.

2 వెంటనే సస్పెన్షన్:

మాజీ సూపరింటెండెంట్ అభిషేక్ అరోరాను తక్షణం విధులనుంచి తొలగించాలి.

3 రికవరీ చర్యలు:

అవినీతి ద్వారా నష్టపోయిన మొత్తాన్ని సంబంధిత అధికారుల జీతాల నుండి రికవరీ చేసి ప్రజా ఖజానాకు వాపసు చేయాలి.

4 భవిష్యత్తు రక్షణ:

ఇలాంటి అవినీతి మళ్లీ జరగకుండా కఠిన నిబంధనలు, ఆడిట్ మెకానిజం అమలు చేయాలి.

విశ్లేషణ పారదర్శకతే ప్రజా రక్షణ

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పర్యవేక్షణ లేకపోవడం వల్ల చిన్న అక్రమాలు పెద్ద అవినీతికి దారి తీస్తున్నాయి.

శిక్షల లేమి అవినీతికి ఆశ్రయం ఇస్తోంది.

బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుంటేనే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం నిలుస్తుంది.

"ప్రజా ధనం పవిత్రం" ు చుంచు కుమార్ పిలుపు

"ప్రజా ధనాన్ని కాపాడడం అంటే దేశాన్ని కాపాడటం.

మౌనం అనేది సహకారం ు అవినీతిని నిర్లక్ష్యం చేయడం అంటే దానిని ప్రోత్సహించడం," అని చుంచు కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.



ప్రజలు తమ చుట్టుపక్కల జరుగుతున్న అక్రమాలను స్థానిక అధికారులకు, మీడియాకు, ప్రజాసంఘాలకు తెలియజేయాలని ఆయన కోరారు.

ప్రజాస్వామ్య పునరుజ్జీవనానికి ఇది పరీక్ష

ప్రతి ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించడం సమాజ భద్రతకు మూలస్తంభం.

ప్రజాధర్మ పార్టీ స్పష్టం చేసింది ు "ప్రజా ధనం తల్లి లాంటిదిబీ దోచినవాడు ఎవరివారైనా, అతడు దోషి."

ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటేనే ప్రజా నమ్మకం తిరిగి వస్తుందిబీ లేకపోతే సామాజిక ఆగ్రహం అణచలేనిది అవుతుంది.

సోషల్ మీడియా క్యాప్షన్

"ప్రజా ధనం పవిత్రం ు ఎయిమ్స్ అవినీతి ఘటనపై తక్షణ అన్వేషణ జరిపి బాధ్యులనుంచి ఖజానాకు రికవరీ చేయాలి!"

చుంచు కుమార్, ప్రజాధర్మ పార్టీ

# సమాజానికి దిక్సూచి నిజమైన జర్నలిస్ట్

## నవ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర అక్షరానిదే

## బజ్జుర్ల శ్రీనివాస్ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ జనరల్ సెక్రెటరీ

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21

సమాజంలో జరిగే ఎన్నో సంఘటనలు, సమస్యలు మన దృష్టికి తేడా లేకుండా వస్తాయి. వాటిని గమనించడం, ప్రజలకు తెలియజేయడం, సమాజాన్ని మేల్కొల్పడంయ ఇది విలేఖరి ప్రధాన బాధ్యత. నిజానికి సాక్ష్యం చెప్పడం ఎప్పుడూ సులభం కాదుబీ అది కొన్నిసార్లు నొప్పిని పుట్టిస్తుంది. కానీ ఆ నొప్పే సమాజానికి మార్పు తెస్తుంది. విలేఖరి రిపోర్టులు, విశ్లేషణలు, పరిశోధనలు, మాకిప్పుడు కనపడని సమస్యలను వెలికితీస్తూ, ఒక హెచ్చరికగా, జాగ్రత్తగా పసిగట్టే ముక్కు వాసనల వలె పనిచేస్తాయి.

మనిషి ముక్కు సువాసనను, దుర్వాసనను గుర్తించి ఏది మధురం, ఏది హానికరం అనేది తేడా చెప్పగలదు. అలాగే, విలేఖరి కూడా సమాజంలో మంచి చెడు రెండింటినీ స్పష్టంగా చూపే కళ్ళు, చెవీ, ముక్కుల వలె ఉంటుంది. అభివృద్ధి గాథలు, సత్ప్రయత్నాలను వెలుగులోకి తీసుకువస్తూ, అవినీతి, అన్యాయం, నిర్లక్ష్యం వంటి సమస్యలను సమాజానికి అర్థమయ్యేలా చూపిస్తాడు. వార్త నొప్పించేలా ఉన్నా, ఆ నొప్పే సమాజాన్ని మేల్కొలిపే ఔషధం అవుతుందని విలేఖరి తెలుసు.

విలేఖరి కేవలం వార్తా వ్రాతకనే కాదుబీ ఆయన సమాజానికి మార్గదర్శకుడు. ఆయన రిపోర్టులు మానవతా పరిమళాన్ని వెలికితీస్తాయి, లేదా దుర్వ్యవహారపు దుర్వాసనలను బయటపెడతాయి. అయినప్పటికీ, ఎప్పుడూ నిజాన్ని చెబుతాడు. రాజకీయ ప్రయోజనాలు కదా, బాధ్యత మాత్రమే. సత్యాన్ని ధైర్యంగా చెప్పడం విలేఖరి వృత్తి ధర్మంబీ సమాజాన్ని మేల్కొల్పడం ఆయన ప్రధాన లక్ష్యం.

చతుర్థాంగం – విలేఖరి కర్తవ్యం

ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికారంగాన్ని 'చతుర్థాంగం'గా పిలుస్తారు. విలేఖరి సామాజిక సమస్యలను వెలికితీసే కళ్ళు, చెవీ, గొంరుగా ఉంటాడు. తాగునీటి సమస్య, పట్టణంలో అవినీతి, ప్రభుత్వ నిర్లక్ష్యంయఎక్కడో సమస్య ఉందో, విలేఖరి దానిని వెలికితీస్తాడు. ఆయన పరిశోధన ద్వారా బయటపడే ఒక్క సమస్య కూడా పెద్ద మార్పుకు నాంది పలకవచ్చు. సమస్యలు మొలకెత్తకముందే గుర్తించి, పరిష్కార దిశలో చర్చకు ప్రేరేపించడం విలేఖరి ముఖ్య కర్తవ్యం.

ముక్కుకు, విలేఖరికి పోలిక

ముక్కు చెడు వాసనను పసిగట్టి అప్రమత్తం చేస్తుంది. అలాగే, విలేఖరి కూడా దుర్వాసనలుగా ఉన్న సామాజిక సమస్యలను పసిగట్టి, ప్రజలకు అందిస్తాడు. అధికారులు, పాలకులు సమయానికి స్పందించగలిగేలా చేస్తాడు. సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, నిజాన్ని ధైర్యంగా చెప్పడయఇది విలేఖరి వృత్తి ధర్మమే



కాక, సమాజం కోసం ఒక బాధ్యత.

విలేఖరి పరిశోధన, విశ్లేషణ, సాహసాన్ని కలిగిన రచనల ద్వారా సమాజానికి వెలుగును పంచుతాడు. వార్త వ్రాసేవాడు కాదు, మార్పు కలిగించేవాడే నిజమైన విలేఖరి. సమాజంలో ఆరోగ్యకరమైన గాలి ప్రవహించాలంటే విలేఖరి ముక్కు ఎప్పుడూ పసిగడుతూ ఉండాలి.

నిజానికి శబ్దం ఉండదు, కానీ విలేఖరి ద్వారా అది వినిపిస్తుంది. ప్రజల మనసులు గమనించే ముక్కు వాసనలే పత్రికా రంగ మర్మం. విలేఖరి నిజాన్ని చూపే కలం, ప్రజాస్వామ్య వ్యవస్థకు వెలుగునిచ్చే దీపం, సమాజానికి మార్పు అందించే ఔషధం.

# సౌత్ ఆఫ్రికాలో కామారెడ్డి జిల్లా వాసి అనుమాదాస్పద మృతి.

కామారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 21

బతుకుదెరువు కోసం సౌత్ ఆఫ్రికా దేశానికి వెళ్లిన ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ ఘటన దీపావళి పండుగ రోజు మృతుడి కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే... కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన బత్తుల శ్రీనివాస్( 32 ) బోరు బండి ఆపరేటర్ గా సౌత్ ఆఫ్రికాలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే ఆ యువకుడు నివాసం ఉండే ఇంటి వెనకాల, చెట్టుకు ఉరి వేసుకొని శవమై కనిపించడం కుటుంబ సభ్యులను ఒక్కసారిగా షాక్ కు గురి చేసింది. అక్కడి నుంచి పంపిన ఫోటోలను ఒకటికి రెండుసార్లు పరిశీలించగా, దారుణంగా హతమార్చి, ఆత్మహత్య, చేసుకున్నట్లు చిత్రీకరించారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అతడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని, ముమ్మాటికీ హత్యేనని కుటుంబ సభ్యులు వాదిస్తున్నారు. గత ఐదారు సంవత్సరాలుగా అదే దేశం వెళుతున్న శ్రీనివాస్, ఐదు నెలల క్రితమే ఇండియాకు వచ్చి వెళ్ళాడని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతునికి భార్య నవనీత, కూతురు లాస్య, కుమారుడు నిహాల్, తండ్రి బలరాం, తల్లి స్వరూప ఉన్నారు.



పండుగ రోజు ఇక్కడున్న కుటుంబ సభ్యులకు శ్రీనివాస్ మరణ వార్త తీరని విషాదాన్ని నింపింది. అక్కడి నుంచి మృతదేహం స్వదేశానికి రావడానికి మూడు, నాలుగు రోజులు పట్టవచ్చని చెబుతున్నారు.లి

# ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండే ఒకే ఒక్కడు.. పోలీస్

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 21 ప్రపంచమంతా నిద్రలో ఉంటే వీరు శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించిన పోలీసు అమరవీరులు ఎందరో ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపిం చడం మనందరి బాధ్యత. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల దినం. గతంలో ప్రపంచాన్ని అంతా అతలాకుతలం చేసిన కరోనా గత్తర కాలంలో పోలీసుల సేవలు మరువలేం. మన కాళ్లు బయటకు రాకుండా.. నిత్యం శ్రమిస్తూ అనేక మంది ఆ మహమ్మారి కరోనా కాటుకు బలైనారు. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం



ఒక్క పోలీసు ఉద్యోగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుం టారు. ప్రతి ఒక్కరూ ప్రతీ అవసరానికీ సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. నిద్రాహారాలు మాని డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే. సమయపాలన లేని విధులు, పై అధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు.. ఇలా ఎన్నోసమస్యలను ఎదుర్కొంటున్నారు. అనేక సమస్యలు, ఒత్తిడులు ఎన్ని ఎదురైనా సమాజమనే కుటుంబాన్ని రక్షించడానికి నిరంతరం సూర్యునిలా కృషి చేస్తున్న పోలీసులకు కృతజ్ఞతలు. వారిని గౌరవించడం మనందరి బాధ్య

# జీవన్ రెడ్డి ఆరోపణలపై అధ్యయనం చేస్తాం సురేఖ వివాదం ముగిసింది టిపిసిసి చీఫ్

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 21 ఇంటర్నెట్ డెస్క్, తనను మానసికంగా హింస పెడుతున్నారని.. కాంగ్రెసోడు అడిగితే అభివృద్ధి చేయరా? అంటూ ఆ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి చేసిన భావోద్వేగ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నేత అని.. ఆయన చెప్తున్న అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. జీవన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై అధ్యయనం చేస్తామన్నారు. జీవన్ రెడ్డికి ఏమైనా సమస్యలుంటే అక్కడి మంత్రి లక్ష్మణ్ పరిష్కరిస్తారని చెప్పారు. మంత్రుల్లో తనకంటే సీనియర్లు ఉన్నారని. తనకంటే జూనియర్లు ఉన్నారని వ్యాఖ్యానించారు.

నిన్నటితో మంత్రి కొండా సురేఖ వివాదం ముగిసిందని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. సున్నితమైన అంశాలపై స్పందించేటప్పుడు సంయమనం పాటించాలన్నారు. కొండా సురేఖతో మాట్లాడమని సీఎం రేవంత్ ఆదేశించారని.. ముఖ్యమంత్రికి మంత్రులందరూ సమానమేనని స్పష్టం




చేశారు. సురేఖకు ఉన్న ఇబ్బందులను ముఖ్యమంత్రితో చెప్పానని.. తన కూతురు పొరపాటున మాట్లాడిందని కొండా దంపతులు విచారం వ్యక్తం చేశారని తెలిపారు. ఇక నుండి ఏ సమస్య ఉన్నా తనకే చెప్పమని సురేఖతో సీఎం రేవంత్ చెప్పారని వివరించారు. పార్టీలో ఉన్న సమస్యలను క్రమశిక్షణ కమిటీ పరిష్కరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సమస్యలను చాలా పెద్ద మనసుతో పరిష్కారం చేసుకుంటామని చెప్పారు.తనను హలాల్ చేసి రోజుకింత ఎందుకు చంపేస్తున్నారు? అంటూ సోమవారం జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేసారి చంపండంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందు అసహనం వ్యక్తం చేశారు. కమిటీలు, కాంట్రాక్టులు బీఆర్ఎస్ నుంచి వచ్చినవారికే ఇస్తున్నారని మండిపడ్డారు. తాము వలసదారులమేమీ కాదని ఆగ్రహించారు. తాము కాంగ్రెస్ కౌలుదారులం కాదని.. పట్టాదారులమంటూ వ్యాఖ్యానించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'వాడెవడు అసలు మా మీద పెత్తనం చెలాయించడానికి? మేము చెప్తే అభివృద్ధి చేయడం లేదు! ఫిరాయింపు ఎమ్మెల్యేల మాటలు వింటున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు అడిగితేనే అభివృద్ధి చేస్తాం అని బోర్డు పెట్టుకున్నారా?' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు..

# బీఆర్ఎస్ 40 మంది స్టార్ క్యాంపెయినర్స్




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్స్ నియమించింది బీఆర్ఎస్ పార్టీ. అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు సహా. 40 మంది సీనియర్ నేతల పేర్లను విడుదల చేసింది. నవంబర్ 11న జరగనున్న ఈ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గోపీనాథ్‌ను అధికారిక అభ్యర్థిగా ప్రకటించిన బీఆర్ఎస్, క్యాంపెయిన్‌ను మరింత బలోపేతం చేయడానికి ఈ చర్య తీసుకుంది. ఈ జాబితాలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మహమూద్ అలీ, పి. సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్యేలు కలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరులు ఉన్నారు. ఈ నాయకులు రోడ్ షోలు, పబ్లిక్ మీటింగులు, డోర్–టు–డోర్ క్యాంపెయిన్‌ల ద్వారా ఓటర్లను చేరుకుని, పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తారు. కేసీఆర్.. పార్టీ అభ్యర్థికి బీ–ఫారమ్ ఇంకా రూ.40 లక్షల చెక్‌ను అందజేసిన సందర్భంగా, ఈ క్యాంపెయినర్ల జాబితా విడుదల చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి ఈ ఉప ఎన్నిక కాంగ్రెస్ ప్రభుత్వంపై రిఫరెండమ్‌లా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. 'కాంగ్రెస్‌లోని 420 హామీలు ఓటర్లను మోసం చేశాయి. బీఆర్ఎస్ పాలనలో రైతులు, కార్మికులు, మహిళలు అందరూ ప్రయోజనాలు పొందారు' అని ఆయన చెప్పుకొచ్చారు.బి ఈ క్యాంపెయిన్ ద్వారా బీఆర్ఎస్, సానుభూతి ఫ్యాక్టర్‌ను కూడా ఉపయోగించుకుని, జూబ్లీహిల్స్‌లో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పార్టీ వార్ రూమ్‌ను కూడా ఏర్పాటుచేసి, క్యాంపెయిన్ వ్యూహాలను రూపొందిస్తోంది.ఈ ఎన్నికలు బీఆర్ఎస్ పునరుద్ధరణకు కీలకమైనవిగా మారతాయని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆస్తి వివాదం 3 రోజులుగా ఇంటి వద్దే తండ్రి మృతదేహం



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21

అనారోగ్యంతో తండ్రి మృతి చెందాడు. అంత్యక్రియలు చేయాల్సిన కుమారులు మొండికేశారు. ఆస్తి పంపకాలు జరిగితే తప్ప దహన సంస్కారాలు చేయబోమని తేల్చి చెప్పారు. గ్రామ పెద్దలు, పోలీసులు నచ్చజెప్పినా ముందుకు రాలేదు. దీంతో మూడు రోజులుగా తండ్రి మృతదేహం ఇంటి ముందే పెట్టుకొని ఉన్నారు. ఈ అమానవీయ ఘటన పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం పాత సొలస గ్రామంలో చోటు చేసుకుంది.

## స్మశానంలో దీపావళి వేడుకలు.



నివాస్ న్యూస్ ప్రతినిధి

సాధారణంగా దీపావళి పండుగ రోజున అందరూ దేవుళ్ళను పూజిస్తారు. కానీ కొన్ని సామాజికవర్గాల కుటుంబాలు మాత్రం సమాధుల వద్ద పూజలు నిర్వహించి.. చనిపోయిన తమ పూర్వీకులను గుర్తుచేసుకుంటారు. దీపావళి పండుగ రోజు అందరూ ఇళ్ల ముందు దీపాలు వెలిగిస్తే.. వీళ్లు మాత్రం స్మశాన వాటికల వద్దకు వెళ్లి సమాధుల ముందు దీపాలు వెలిగించి టపాసులు కాల్చి దీపావళి పండుగను జరుపుకుంటారు. ఇలాంటి ఆచారాన్ని ఆరు దశాబ్దాలకు పైగా కొనసాగిస్తున్నారు కరీంనగర్ జిల్లాలోనే ఓ సామాజిక వర్గం.

## జూబ్లీహిల్స్ బైపోల్ ప్రచారానికి కెసిఆర్ ఫుల్ జోష్‌లో గులాబీ శ్రేణులు




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21

హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నవంబర్ 11న ఉపఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించగా.నామినేషన్ల పర్వానికి నేటితో ఎండ్ కార్డ్ పడింది. అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గెలుపే లక్ష్యంగా ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు. అధికార కాంగ్రెస్, బీజేపీ నేతలు గడగడపకు వెళ్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ తమ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. ఈ మేరకు మొత్తం 40 మందితో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ లిస్ట్ విడుదల చేశారు. అయితే, అందరూ ఊహించినట్లుగానే స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో తొలిపేరు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు ఉంది. దీంతో ఆయన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొనబోతున్నారనే ఊహాగానాలకు తెరపడినట్లైంది. అదేవిధంగా కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావుతో పాటు మరో 36 మంది పేర్లు ఉన్నాయి.

చాలా నెలల తరువాత ప్రజా క్షేత్రంలోకి గులాబీ బాస్ ఎంట్రీ ఇస్తుండటంతో అటు పార్టీ శ్రేణుల్లోనూ.. ఇటు పొలిటికల్ సర్కిల్స్‌లోనూ హాట్ టాపిక్‌గా మారింది.

## రూ.66 వేల పెట్టుబడి 7.5 క్వింటాళ్ల ఉల్లి విక్రయిస్తే రూ.664 వచ్చింది.

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉల్లి రైతులకు కోయకుండానే కన్నీళ్లు వస్తున్నాయి. పెట్టిన పెట్టుబడిలో పదో వంతు కూడా వారి చేతికి రావడం లేదు. కనీసం పంటను మార్కెట్‌కు తరలించిన ఖర్చులు కూడా రాకపోవడంతో.

అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడం.. చేతికొచ్చిన ఆ మాత్రం పంటకు రేటు లేకపోవడంతో భారీ నష్టాలను చవిచూస్తున్నారు. మరికొందరు రైతులు.. పంటను కోసి, వాటిని మార్కెట్‌కు తీసుకెళ్లినా ఆ ఖర్చులు కూడా రావడం లేదని.. పంటను కోయకుండా అలాగే పొలాల్లో వదిలేస్తున్నారు.

మహారాష్ట్ర రైతు సుదామ్ ఇంగ్లే ఉల్లి సాగు కోసం రూ.66 వేల పెట్టుబడి పెట్టారు. భారీ వర్షాల కారణంగా పంట దెబ్బతినడంతో.. 7.5 క్వింటాళ్ల ఉల్లి పంట మాత్రమే వచ్చింది. ఆ ఉల్లి పంటను మార్కెట్‌కు తరలించగా.. రవాణా ఖర్చులు పోను ఆయనకు కేవలం రూ. 664 మాత్రమే మిగిలాయి. పెట్టుబడి కూడా తిరిగి రాకపోవడంతో ఆవేదన చెందిన సుదామ్ ఇంగ్లే.. మిగిలిన పంటను అమ్మడం కంటే పొలానికి ఎరువుగా మార్చడమే మేలు అని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

ఎడతెరిపి లేని వర్షాలు, ధరలు భారీగా పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని.. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రైతుల ఆత్మహత్యలు పెరుగుతాయని తీవ్ర హెచ్చరికలు చేశారు. ఈ దయనీయ పరిస్థితి మహారాష్ట్రలోని ఉల్లి, టమోటా, సోయాబీన్ వంటి అనేక పంటలు సాగు చేసే రైతులందరిదీ అని ఈ వార్త తెలియజేస్తోంది. పంట కోసం ఆరుగాలం శ్రమించిన అన్నదాతలకు ఈసారి మిగిలింది కన్నీరేనని తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతోంది. పెట్టుబడి ఖర్చులు కూడా తిరిగి రాకపోగా.. కనీసం మార్కెట్‌కు పంటను తరలించిన రవాణా ఖర్చులూ దక్కని దయనీయ పరిస్థితి మహారాష్ట్ర రైతన్నలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది.బి

మహారాష్ట్ర పూణే సమీపంలోని పురందర్‌కు చెందిన రైతు సుదామ్ ఇంగ్లే.. తన పొలంలో ఉల్లి సాగు కోసం సుమారు రూ.66 వేల ఖర్చు చేశారు. అయితే ఇటీవల కురిసిన ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా పంట పూర్తిగా దెబ్బతింది. అయినప్పటికీ.. కొంత భాగాన్ని కాపాడి దాన్ని బస్తాల్లో నింపి.. రూ.1,500 ఖర్చు చేసి పురందర్ మార్కెట్ యార్డుకు తరలించారు.

అక్కడ 7.5 క్వింటాళ్ల ఉల్లిపాయలను విక్రయించగా.. రవాణా, లోడింగ్ ఖర్చులు (రూ. 1,065) పోను ఆయన చేతికి వచ్చింది కేవలం రూ. 664 మాత్రమే. అంటే రూ.66 వేలు ఖర్చు పెడితే కనీసం వెయ్యి రూపాయలు కూడా మిగలలేదు. ఆ రైతు అమ్మిన ఉల్లిపాయలు నష్టం ఆధారంగా కిలోకు రూ. 3, రూ. 2, రూ. 10 చొప్పున అమ్ముడుపోయాయని తెలుస్తోంది.

తనకు జరిగిన నష్టాన్ని చూసి సుదామ్ ఇంగ్లే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక ఎకరం భూమి నుంచి వచ్చిన పంట మాత్రమేనని.. తనకు



మరో ఒకటిన్నర ఎకరాల్లో ఉల్లి పంట ఉందని పేర్కొన్నారు. దాన్ని మార్కెట్‌కు తీసుకెళ్లి మరింత నష్టపోవడం కంటే.. రోటవేటర్ వేసి పొలానికి ఎరువుగా మార్చేస్తానని చెప్పారు. అమ్మడం కంటే అదే లాభదాయకమని వాపోయారు. తన లాంటి పెద్ద రైతుల పరిస్థితే ఇలా ఉంటే.. అప్పులు చేసి సాగు చేస్తున్న చిన్న రైతులు ఎలా బతకాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతాయని ఆయన హెచ్చరించారు.

ఇంగ్లే ఒక్కడిదే కాదని.. మహారాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు.. పడిపోతున్న ధరలు అన్నదాతల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఉల్లిపాయలు, టమోటాలు, బంగాళాదుంపల నుంచి దానిమ్మ, సీతాఫలం, సోయాబీన్ వరకు దాదాపు ప్రతీ పంట పండించిన రైతుకు ఈ సీజన్‌లో ఇలాంటి పరిస్థితే ఎదురైందని చెబుతున్నారు. నాసిక్ ప్రాంతంలో ఏకంగా 80 శాతం ఉల్లిపాయ పంట వర్షాల కారణంగా దెబ్బతినగా. కాపాడిన పంట కూడా నాణ్యత లేకపోవడం వల్ల అతి తక్కువ ధరలకు అమ్ముడవుతోంది. చేతిలో డబ్బు లేకపోవడంతో రైతులు కొనుగోలు శక్తిని కోల్పోయారు. దీంతో గ్రామీణ మార్కెట్లలో దీపావళి కళ పూర్తిగా కరువైంది. నగరాల్లో మాత్రమే దీపావళి వేడుకలు జరుగుతున్నాయని.. పల్లెల్లో దీపం కొనుక్కోవడానికి కూడా డబ్బు లేదని పేర్కొంటున్నారు.

రైతులు ప్రభుత్వ విధానాలను కూడా తప్పుబట్టారు. 2023లో ఉల్లి ధరలు పెరిగినప్పుడు కేంద్రం ఎగుమతులను నిషేధించడం వల్ల ఇతర దేశాలు అంతర్జాతీయ మార్కెట్‌ను ఆక్రమించాయని, దీనివల్ల భారతదేశం తమ ఎగుమతి వాటాను కోల్పోయిందని ఆరోపించారు. ధరలు పెరిగినప్పుడు ఎగుమతిని నిషేధించిన ప్రభుత్వం.. మార్కెట్ ధరలు కుప్పకూలినప్పుడు గిట్టుబాటు ధర ఇచ్చి ఉల్లి పంటను కొనుగోలు చేయదా అని ప్రశ్నించారు. వ్యవసాయం అంటే కష్టాల జీవితమేనా అని రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రైతులు గిట్టుబాటు ధర పొందగలిగితేనే రాష్ట్రంలో నేరాలు తగ్గుతాయని.. నిరుద్యోగ యువత నేరాల వైపు వెళ్లదని రైతు నాయకులు అభిప్రాయపడ్డారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

కాగజ్ గర్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21

కాగజ్ నగర్ ఈ రోజు ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన 13 మందిని పరీక్షించగా అందులో 7 గురికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడునని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సిర్పూర్ శాసనసభ్యులు,ఫౌండేషన్ అధ్యక్షులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.



## రాబోయే 36 గంటల్లో నైరుతి, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 21 నైరుతి బంగాళా ఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన వర్షాలు దక్షిణ కోస్తా,రాయలసీమకు భారీవర్ష సూచన అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం చెట్ల క్రింద నిలబడరాదు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ది ప్రఖర్ జైన్, ఎండీ, విపత్తుల నిర్వహణ సంస్థ.





## నంద్యాల శ్రీశైలంలో రేపటి నుంచి కార్తీక మాసోత్సవాలు.




నంద్యాల జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 21

శ్రీశైలంలో నవంబర్ 21 వరకు కార్తీక మాసోత్సవాలు.. కార్తీక మాసంలో గర్భాలయ, సామూహిక అభిషేకాలు రద్దు. రోజూ విడతలవారీగా మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనం.. శని, ఆది, సోమవారాల్లో కుంకుమార్చనలు నిలుపుదల. అమ్మవారి ఆలయంలో కుంకుమార్చనలు నిలుపుదల.. యథావిధిగా హెూమాలు, కళ్యాణాలు నిర్వహిస్తాం : శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాసరావు

## బోనకల్ మండలం ముష్టికుంట్లలో ఇంటి ముందు నిల్చున్న వ్యక్తిని ఢీకొట్టిన డీసీఎం



బోనకల్ మండలం నివాస్ న్యూస్ అక్టోబర్ 21

అదుపుతప్పి ఢీకొట్టడంతో హుస్సేన్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు చికిత్స పొందుతూ హుస్సేన్ మృతి

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముగిసిన నామినేషన్ గడువు




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 21

150కి పైగా నామినేషన్లు దాఖలు